ర్యాలీ నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలి..

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 24 : మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలతోపాటు బిల్లులను విడుదల చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు తహసీల్దార్ కార్యాలయం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తమకు రూ.10 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నినాదాలుచేస్తున్నమధ్యాహ్నా భోజన కార్మికులు

కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

దస్తురాబాద్, డిసెంబర్ 24 : తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం 4వ రోజు సమ్మెకు చేరుకుంది. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న జీతాలు, బిల్లులను చెల్లించాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు తమ సమ్మె కొనసాగిస్తామని తెలిపారు.

ఖాళీ వంటపాత్రతో భిక్షాటన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కార్మికుల ధర్నా..

తానూర్, డిసెంబర్ 24 : మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మంగళవారం ధర్మాబాద్, భైంసా రహదారిపై ధర్నా చేశారు. అనంతరం వారం సంతలో ఖాళీ వంట పాత్రతో భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.26వేలు అమలు చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు అక్రమ తొలిగింపులు, రాజకీయ వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న వీసీ

అమ్మవారిని దర్శించుకున్న మహిళ విశ్వవిద్యాలయ వీసీ

బాసర, డిసెంబరు 24 : బాసర సరస్వతీ అమ్మవారిని మంగళ వారం చాకలి ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ సూర్య ధనంజయ్ దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట రిటైర్డ్ కమిషనర్ వాణిజ్య పన్నుశాఖ, ప్రస్తుత హైకోర్టు న్యాయవాది ధనంజయ్ నాయక్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఇన్‌స్ట్రక్టర్ రవితేజ, కవి, విమర్శకులు మంత్రి శ్రీనివాస్ ఉన్నారు.

గుత్తేదారులకు బిల్లులు ఇస్తరు.. సీఆర్టీలకు జీతాలివ్వరా..?

ఉట్నూర్, డిసెంబర్ 24 : గుత్తేదారులకు బిల్లులు ఇస్తున్న ప్రభుత్వం సీఆర్టీలకు మాత్రం జీతాలివ్వకుండా వారి కడుపులు మాడ్చుతుందని బీఆర్ఎస్ నాయకుడు, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్ చౌహాన్ అన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ముందు సీఆర్టీల రిలే దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన ఆశ్రమాల్లో విషపూరిత ఆహారంతో విద్యార్థులు ప్రాణాలు పోతోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్టీ నాయకులు ఉన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి
-అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 24 : వినియోగదారుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవంలో భాగంగా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి వినియోగదారునికి హక్కులు, చట్టాలు న్యాయపరమైన వివరాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. వినియోగదారుడు కొన్న ప్రతి వస్తువుకు రశీదును పొందడం తప్పనిసరి అని అన్నారు.వస్తువు క్వాలిటీతో పాటు క్వాంటిటి కూడా ముఖ్యమేనని అన్నారు. వ్యాపారస్తులంతా వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలన్నారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అదికారి కిరణ్ కుమార్, రేషన్ డీలర్లు, వ్యాపారస్తులు అదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కడెం, డిసెంబర్ 24 : కడెం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 15 ఏండ్ల అనంతరం కలుసుకున్నారు. కడెం జడ్పీ పాఠశాలలో 2008-09 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు మండలంలోని కొండుకూర్ గ్రామంలోని ఎస్‌కే ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన కట్ట రాజ మౌళి, కుమారస్వామి, కిషన్, నగేశ్ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. అనంతరం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

సోన్, డిసెంబర్ 24 : నిర్మల్ మండలంలోని రత్నాపూర్‌కాండ్లీ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007-08 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 16 సంవత్సరాల క్రితం ఈ పాఠశాలలో చదివి వివిధ వృత్తుల్లో స్థిరపడి అందరూ ఒకేచోట చేరి కలుసుకోవడంతో ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం అప్పటి గురువులను సన్మానించారు.

జగదంబాదేవి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నేరడిగొండ, డిసెంబర్ 24 : రాజురా గ్రామంలో జగదంబాదేవి, సేవాలాల్ మహారాజ్ ఆలయాల్లో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పూజలు చేశారు. అమ్మవారికి టెంకాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎదులాపురం, డిసెంబర్24 : 2025లో రైతులకు మరింత చెరువయ్యేల బ్యాంక్ పథకాలను విస్తృతం చేస్తామని డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. మంగళవారం బ్యాంక్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. రైతులు రుణాలు తీసుకొని సకాలంలో చెల్లిస్తే వడ్డీ కూడా తక్కువ పడుతోందన్నారు. బ్యాంక్ ద్వారా ఇండ్లు, వాహనాల రుణాలతో పాటు కొత్తగా రైతులకు కర్షక మిత్ర పథకం ద్వారా రుణాలు అందిస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమిత్ షాను బర్తరఫ్ చేయాలి
- డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

ఎదులాపురం, డిసెంబర్ 24 : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు పిలుపు మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరంలో అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకుని అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బోథ్, డిసెంబర్ 24 : తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కోసం ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు తత్కాల్ షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలంగాణ ఓపెన్ స్కూల్, బోథ్ స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 30లోగా ఆన్‌లైన్ లేదా మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాల కోసం 89786 88083, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సంప్రదించాలని సూచించారు.

దొంగలకు రిమాండ్

ఉట్నూర్, డిసెంబర్ 24 : ఉట్నూర్ డివిజన్ కేంద్రంలో వరుస దొంగతనాలు పోలీసులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. దీంతో ప్రత్యేక నిఘా ద్వారా దొంగలను పట్టుకున్నారు. ఉట్నూర్ ఎస్ఐ మనోహర్ వివరాల ప్రకారం.. పక్కా సమాచారం మేరకు పట్టణానికి చెందిన షేక్ మోసిన్, షేక్ సాజీద్, సిందే రాజాలను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు. వీరు తాగుడుకు బానిసై, జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 2.1 తులాల బంగారం, 70 తులాల వెండిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వరుస దొంగతనాలతో పట్టణంలో రాత్రి బందోబస్తును పెంచినట్లు తెలిపారు. తమ ప్రాంతాలలో ఎవరైన అనుసాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

ఉద్యోగ సమస్యలపై పోరాడుతా..

నార్నూర్, డిసెంబర్ 24 : రాబోవు పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలిపి పట్టుభద్రులుగా గెలిపిస్తే ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలపై పోరాడుతానని పట్టుభద్రుల అభ్యర్థి, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులతో మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గతంలో మేయర్ చేసిన సేవలు గుర్తు చేశారు. తనను గెలిపిస్తే 24గంటలు మీ కోసమే పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ పాల్గొన్నారు.

సీఆర్టీల సమస్యను పరిష్కరించాలి

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 24: గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న సీఆర్టీటీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సివిల్ సప్లై మాజీ చైర్మన్, పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ఎదుట సమ్మే చేస్తున్న సీఆర్టీటీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సీఆర్టీటీలు కోరుతున్న న్యాయ పరమైన డిమాండ్‌లను పరిష్కరించి, ఉద్యోగ భద్రతను కల్పించాలని అన్నారు. సమ్మే చేయడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. విద్యార్థుల, ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇచ్చిన హామీలు పరిష్కరించాలని అన్నారు. అనంతరం వారికి భోజన వసతుల కొరకు పదివేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, బీర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్, సాజిద్ ఉన్నారు.

నార్నూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మాట్లాడుతున్న పట్టుభద్రుల అభ్యర్థి సర్దార్ రవీందర్‌సింగ్

దొంగ అరెస్టు

భైంసా, డిసెంబర్ 24 : వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగను రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ అవినాశ్ కుమార్ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పట్టణంలోని శాస్త్రీనగర్‌కు చెందిన పులి ప్రదీప్ రెండేండ్ల నుంచి భైంసాకు చెందిన వెంకటలక్ష్మీతో సహజీవనం చేస్తున్నాడు. ఈ క్రమంలో సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో వరుస దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ నెల 22వ తేదీ ఆదివారం రాత్రి కుభీర్ మండలం పార్డి (బి)లో గల రాజరాజేశ్వర దేవాలయంలో చోరీకి పాల్పడ్డారు. అనంతరం కుభీర్ మీదుగా చొండి గ్రామంలో గల దత్త సాయి మందిరంలో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. పార్డీ (బీ)లో దొంగతనం చేసి తిరిగి భైంసా వస్తుండగా కుభీర్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. కొంత కాలంగా నిర్మల్ జిల్లాలోని భైంసా, కుభీర్, ముథోల్, బాసర, నర్సాపూర్ (జీ) మండలంలో దొంగతనాలు చేస్తున్నట్లు నేరం ఒప్పుకున్నాడు. ఇప్పటి వరకే వీరిపై ఎనిమిది కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి దాదాపు రూ.10 వేలు రికవరీ చేశామని తెలిపారు.

రైతులకు ఆయిల్ పామ్ పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆయిల్ పామ్‌పై రైతులకు అవగాహన

లోకేశ్వరం, డిసెంబర్, 24: మండలంలోని కనకాపూర్‌లో మంగళవారం ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ యూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి మల్లేశ్వరరావు , భైంసా డివిజన్ ఉద్యానశాఖ అధికారి జావిడ్ పాషా మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా ఉన్న రాయితీ వివరాలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రాప్ మేనేజర్ కర్నాకర్ రెడ్డి, భైంసా డివిజన్ ఏరియా మేనేజర్ ఆడెపు శేఖర్, ఆయిల్ ఫామ్ క్లస్టర్ ఆఫీసర్లు, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈవో

సోన్, డిసెంబర్ 24 : మండలంలోని వెల్మల్ బొప్పారం గ్రామంలోని శ్రీ సాయి పాఠశాలను మండల విద్యాధికారి తొడిశెట్టి పరమేశ్వర్ మంగళవారం సందర్శించారు. విద్యార్థుల ప్రగతి, పాఠశాల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలను అడిగి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మినర్సయ్య, అకాడమిక్ డైరెక్టర్ రమణాచారి, వైస్ ప్రిన్సిపాల్ అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

నిర్మల్ మండలంలోని రత్నాపూర్‌కాండ్లీ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007-08 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 16 సంవత్సరాల తర్వాత అందరూ ఒకేచోట కలుసుకోవడంతో ఆనాటి రోజులను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. అనంతరం అప్పటి గురువులను సన్మానించారు.

అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

ఎదులాపురం, డిసెంబర్ 24 : పార్లమెంటు సాక్షిగా భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు.

ఆర్డీవోకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఇచ్చోడ, డిసెంబర్ 24 : పలు కుటుంబాలను మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శించారు. అడిగామ(బీ)కు చెందిన కదం అబసాబ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు కడమంచి భీముడు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి ఉన్నారు.

తలమడుగు, డిసెంబర్ 24 : మండలంలోని భరంపూర్‌కు చెందిన మాడురి మల్లేశ్ అమ్మ ఇటీవలే మృతి చెందాడు. మంగళవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

నేరడిగొండ, డిసెంబర్ 24 : మండల కేంద్రంలోని పండుగ చంద్రశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కొప్పుల గంగాధర్ తండ్రి కొప్పుల లస్మన్న మృతి చెందాడు. డాక్టర్ ఇస్లాముద్దీన్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ బాధిత కుటుంబాలను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట రమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు రాథోడ్ సురేందర్, బాబులాల్, జాదవ్ మహేందర్, గులాబ్‌సింగ్, సోమేశ్, నారాయణ పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఉట్నూర్,డిసెంబర్24 : మండలంలోని గంగాపూర్‌కు చెందిన శీలం ఎల్లమ్మ కుమార్తె హారిక మృతిచెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ రాథోడ్ చారులత మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు.

వివరాలు తెలుసుకుంటున్న చారులత

సారంగాపూర్, డిసెంబర్ 24 : మండలంలోని చించోలి(బీ) గ్రామానికి చెందిన మహమ్మద్ సోహెల్ దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న జిల్లా గంధ్రాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ మంగళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయనతో మున్సిపాల్ కౌన్సిలర్ మహ్మద్ ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అహ్మద్ ముక్తార్, మాజీ సర్పంచ్ రమేష్, నాయకులు చంద్రశేఖర్, షేక్‌షేఫిక్, చాట్లా కాశీనాథ్, రహిమత్, రమేష్, ఖిజార్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికే ప్రాధాన్యత

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 24: గ్రామాల అభివృద్ధికే మొదటి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని నీలగొంది గ్రామంలో రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ కట్టుబడి ఉందని అన్నారు. దశలవారిగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పీఆర్ డీఈ రమేష్, నాయకులు మర్సుకోల తిరుపతి, ఖయ్యూం, చంద్రయ్య, మధన్‌రావు, ఎక్బాల్, రమేష్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూమిపూజచేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉన్నత లక్ష్యాలతో చదవాలి

ఉట్నూర్, డిసెంబర్ 24 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బీఈడీ కళాశాలలో నిర్వహించిన ప్రెషర్స్‌డే వేడుకలలో యన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిషత్ తరగతిలోనే నిర్మాణమవుతుందన్నారు. సమాజంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని బీఈడీ విద్యార్థులు మంచి ఉపాధ్యాయులుగా మారేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, అధ్యపకులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

'కోణార్క్ ఎన్‌బీఆర్' లో ఉచిత వైద్య శిబిరం

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 24: నిర్మల్ జిల్లా కేంద్రంలోని కోణార్క్ ఎన్‌బీఆర్ దవాఖానలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంకు స్పందన లభించింది. వైద్యుడు డా.షకీల్ 131 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ.. కడుపులో కలిగే ఉబ్బరం సహా ఇతర ఎలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని తక్షణమే పరీక్షలు చేయించుకోవాలన్నారు. దీంతో అత్యంత ప్రమాకరమైన క్యాన్సర్ ముప్పు నుంచి తప్పించుకోవచ్చని సూచించారు. కడుపులో ఉండే కాలేయం క్లోమం సహా పేగుల్లో జరిగే సమస్యలను వెంటనే గుర్తించి చికిత్స పొందాలన్నారు. ఈ సందర్భంగా ఖరీదూన కొలనోస్కోపి, ఎండోస్కోపి, వంటి పరీక్షలతో పలువురు రోగులకు అవసరమైన పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆసుపత్రి నిర్వాహకులు అరవింద్, సంతోష్, విజయ్, సాయి, ప్రీతం తదితరులు ఉన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్,24: పట్టణంలోని విజయ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా పలు పరిశ్రమలు సందర్శించారు. కేదార్నాథ్ కాటన్ జిన్నింగ్ ఫ్యాక్టరీ, వెంకటరమణ మోడ్రన్ రైస్‌మిల్, లక్ష్మీనర్సింహ ట్యూబ్, పైప్ మేకింగ్ ఇండస్ట్రీలను సందర్శించారు. నిర్మల్ కొయ్యబొమ్మల తయారీని తిలకించి వాటి శిల్పకళను చూసి ఆనందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

వస్తువుల తయారీని పరిశీలిస్తున్న విద్యార్థులు

విహార యాత్రలో ధన్నూర్(బీ) ఎంపీపీఎస్ విద్యార్థులు

విద్యార్థుల విహార యాత్ర

బోథ్, డిసెంబర్ 24 : ధన్నూర్(బీ) ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం విహార యాత్రకు వెళ్లారు. గుడిహత్నూర్ మండలంలోని చింతగూడ సమీపంలోని గులాబ్ సింగ్ ఫిల్మ్ సిటీకి విజ్ఞాన విహార యాత్ర కోసం వెళ్లారు. అక్కడి ఆహ్లాదకరమైన వాతావరణంతోపాటు ప్రకృతి సౌందర్యాలను తిలకించారు. సరస్సులో బోటింగ్, జారుడు బల్లలు, జలపాతాలను చూశారు. హెచ్ఎం రావుల శంకర్, రాథోడ్ సవిత, యాల్ల స్వప్న, ప్రశాంత్ కుమార్, సారిక, ఎస్ఎంసీ చైర్మన్ శిల్పాంజలి పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

బోథ్, డిసెంబర్ 24 : తమను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. సీఆర్పీలు, కేజీబీవీ ఉద్యోగులు, ఐఆర్పీలు, సీసీవోలు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, పార్ట్ టైమ్ వర్కర్లు సమ్మెలో పాల్గొంటున్నారు. వీరి సమ్మెతో పాఠశాల నిర్వహణతోపాటు విద్యార్థుల చదువులు, ఎమ్మార్సీ కార్యాలయ నిర్వహణ ఆగిపోయాయి. ప్రభుత్వం స్పందించి తమను వెంటనే రెగ్యూలర్ చేయాలని ఆయా ఉద్యోగులు కోరుతున్నారు.

సమత పౌండేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ ప్రారంభం

నర్సాపూర్ (జీ), డిసెంబర్, 24: మండల కేంద్రంలో సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గత 15 ఏండ్లుగా ఫౌండేషన్ చేస్తున్న సేవలను వివరిస్తూ నర్సాపూర్ (జీ) మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని నిరుపేద కుటుంబాలకు అండగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై సాయికిరణ్, ఆర్ఐ వేణుగోపాల్, సాహెబ్ రావు, అనిల్ కుమార్, క్రాంతి, ప్రవీణ్, భూమారెడ్డి, వాజిద్, సాజిద్ పాల్గొన్నారు.

ఈ నెల 27 నుంచి పూర్తిస్థాయి సమ్మె

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 24: సమగ్ర శిక్షా ఉద్యోగుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 27 నుంచి కస్తూర్బా గాంధీ, అర్బన్ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది పూర్తి స్థాయిలో ప్రత్యక్షంగా సమ్మెలో పాల్గొంటున్నట్లు జిల్లా అధ్యక్షుడు బూసారపు గంగాధర్, నాయకులు మంగళవారం జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందించారు. సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు డిసెంబర్ 10 నుంచి ప్రభుత్వం న్యాయమైన సమస్యలు తీర్చాలని సమ్మె నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన హామీ